



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం, 1 సెప్టెంబర్ 2025 : పేజీలు 11


# 100 సంవత్సరాల నాటికి
# వికసిత్ భారత్‌గా తీర్చి దిద్దడమే మోడీ ఏకైక లక్ష్యం...

- ప్రపంచ దేశాలకు దిక్సూచిగా భారత్ ...
- గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధి...
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- తాండూరు ప్రాంతానికి కేంద్రీయ విద్యాలయం మంజూరుకు కృషి చేయాలి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(ఆగస్టు 31):** భారతదేశంలో 100 సంవత్సరాలులోకి అడుగుడే నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం అని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జినుగుర్తి గ్రామ పరిధిలో వెరిసిన ఏకలవ్య సేంద్రీయ విద్య కేంద్రం సందీపని గురుకుల్ పాటశాలలో నూతన హాస్టల్ భవనాన్ని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

దేశంలో ఎటువంటి మార్పుకైనా గ్రామీణ ప్రాంతాల నుంచి ఉద్యమం ఉండాలన్నారు. మన దేశం స్వరజ్య దేశంగా ఎదగాలని, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలవాలంటే అందుకు ఏకలవ్య గురుకులాల ద్వారానే సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. రాబోయే 100 సంవత్సరాల దేశ స్వరాజ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. పాఠశాలల్లో యోగాను అమలు చేయాలని, దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో మిగతా 3లో

## ఆడిట్ అధికారులపై
# లంచాల ఆరోపణలు

- వికారాబాద్ జిల్లా ఆడిటర్లపై లంచాల మచ్చ
- ప్రభుత్వ శాఖలలో ఆడిట్ చేసిన తర్వాత ముడుపుల చెల్లించాల్సిందేనా ...
- జిల్లాలో కొడైకొస్తున్న ఆడిట్ అధికారుల లంచాల పర్వం




వికారాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః ప్రభుత్వ శాఖలు, మున్సిపాలిటీలు, పంచాయతీలలో ఖర్చు చేసిన డబ్బు నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేశారా లేదా అనేది పరిశీలించాల్సిన ప్రధాన బాధ్యత ఆడిట్ అధికారులది. ఈ కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన ఆడిట్ అధికారులు లంచాలకు అలవాటు పడ్డారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఆడిట్ అధికారుల లంచాల పర్వం వికారాబాద్‌లో జోరుగా కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ అధికారులు ప్రభుత్వకార్యాలయాల్లో తనిఖీలు జరిపి ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్థారు. ప్రతి సంవత్సరం లాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి కూడా కొన్ని శాఖలలో ఆడిట్ పూర్తి అయినట్లు తెలుస్తుంది. ఆడిట్ చేసేందుకు కార్యాలయాలకు వచ్చిన ఆడిటర్లకు తమే వారి ఖర్చులను రోజు చూసుకోవాలని పలువురు శాఖల అదికారులు తెలుపుతున్నారు. ఆడిట్ ఎన్ని రోజులు కొనసాగిస్తే అన్ని రోజులు తమే వారి ఖర్చులు భరించాల్సి ఉంటుందని అంతే కాకుండా ఆడిట్ ముగిసాక పెద్ద ఎత్తున డబ్బులు ఇవ్వాలని వత్తిడి చేస్తారని పలు శాఖల అధికారులు బహిరంగంగా ఆరోపణలు వ్యక్తం చేస్తుస్తున్నారు. ఆడిట్ పూర్తయ్యాక కొన్ని శాఖల్లో "తప్పులు కనుగొనకపోవడం, అనుమానాస్పదంగా కొన్ని విషయాలను, నిధుల అవకతవకలను బహిర్గతం చేయకపోవడంతో ఆడిట్ అధికారులపై వ్యక్తం అవుతున్న అవినీతి ఆరోపణలకు బలం చేకూరుతుంది. మిగతా 3లో

## స్థానికంలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్‌తో
# ఏ.. ఎంపిటిసి స్థానానికి కోతనో.. !

- మాడ్గుల మండలంలో ఒక జడ్‌పిటిసితో పాటు 14 ఎంపిటిసి స్థానాలు
- పాత రిజర్వేషన్ల ప్రకారం గత ఎన్నికల్లో 7స్థానాలు జనరల్, 3 ఎస్సీ, 2 బీసి, 2 ఎస్టీలకు కేటాయింపు
- ఈ దఫా ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తే జనరల్ స్థానాలు తగ్గే అవకాశం
- సర్పంచ్ ఎన్నికలు ముందా.. లేక ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు ముందా అన్న మీమాంసలో ఓటర్లు
- సెప్టెంబర్ 6 నుండి 10 నాటికి పోలింగ్ కేంద్రాల తుదిజాబితాసిద్ధం చేసేలా అధికారిక ప్రకటన
- సెప్టెంబర్ 30లోగా మండలపరిషత్, జిల్లాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించొచ్చంటున్న స్థానికులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): 34 గ్రామపంచాయతిలు, ఒక జడ్‌పిటిసి స్థానంతో పాటు 14 ఎంపిటిసి స్థానాలు కలిగిన మాడ్గుల మండలంలో స్థానిక ఎన్నికల నిర్వాహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రిజర్వేషన్లపై నేటికి ఉత్కంఠ వీడకున్నాగాని.. 48939 జనాభా, 44678 మంది ఓటర్లు, 302 పోలింగ్ కేంద్రాలు ఉన్న ఈ మండలంలో పాత రిజర్వేషన్ల ప్రకారం 2019 స్థానిక ఎన్నికల్లో జడ్‌పిటిసి స్థానం జనరల్‌కు కేటాయించబడగా ఎంపిపి స్థానం జనరల్ మహిళ కాగా 14 ఎంపిటిసి స్థానాల్లో కొల్కులపల్లి, అప్పారెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, ఆర్కపల్లి, గిరికొత్తపల్లి, ఇర్విన్, కలకొండ స్థానాలు జనరల్‌కు, మాడ్గుల-1, అవురుపల్లి, సుద్ధపల్లి, అన్నెబోయిన్‌పల్లి స్థానాలు ఎస్సీకి, మాడ్గుల-2, నాగిల్ల స్థానాలు బీసికి, కూభ్యతాండ, కాత్రగానితాండ స్థానాలు ఎస్టీలకు రిజర్వ్



మాడ్గుల మండల పరిషత్ కార్యాలయం

కాబడ్డాయి. అయితే బిఆర్ఎస్, బిజెపిల వైఖరి అటుంచితే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లి ఎన్నికలకు ముందు బీసిలకు ఇచ్చిన హామి మేరకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ బిసిలకు అమలుచేసి చట్టబద్ధత కల్పించడానికి ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం మొదలు మిగతా 2లో

## స్థానికంలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్‌తో

# ఏ.. ఎంపిటిసి స్థానానికి కోతనో.. !



గత ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్, స్వతంత్ర ఎంపిటిసిలతో జడ్పిటిసి



ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ ఎంపిటిసిలు

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రపతికి నివేదించడం, కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు దేశరాజధానిలో ధర్నా వరకు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్న విషయం విధితమే. అంతేగాకుండ సెప్టెంబర్ 30 లోగా స్థానిక ఎన్నికలు పూర్తిచేయాలన్న హైకోర్టు ఆదేశాలు ఒకవైపు, బీసి రిజర్వేషన్లపై మరోవైపు రాష్ట్రపతి నుండి ఎలాంటి ఆమోదం లభించకపోవడంతో ఎట్టకేళకు కాంగ్రెస్ పార్టీ తరపున బీసిలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తూ స్థానిక ఎన్నికలు నిర్వహించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా సర్పంచ్, వార్డుసభ్యుల పదవీకాలం ముగిసి దాదాపు రెండేళ్ళు కావస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గ్రామపంచాయతి ఎన్నికలు నిర్వహిస్తుందా లేక మండల పరిషత్, జిల్లాపరిషత్‌ల ఎన్నికలు నిర్వహిస్తుందా అన్న మీమాంస స్థానికుల్లో నెలకొంది.

కాగా గత ఎన్నికల్లో మాడ్గుల మండలంలోని 14 ఎంపిటిసి స్థానాల్లో జనరల్‌కు 7స్థానాలు కేటాయించబడగా బీసిలకు 2మాత్రమే కేటాయించబడ్డాయి. ఈ నేపధ్యంలో ఈ దఫా ఎన్నికల్లో ఇతర పార్టీల మట అటుంచి కాంగ్రెస్ బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తే గతంలో జనరల్‌కు కేటాయించిన 7స్థానాలతో పాటు ఎస్సీలకు కేటాయించబడ్డ 3 స్థానాలు, ఎస్టీలకు కేటాయించబడ్డ 2 స్థానాల్లో ఏ స్థానాలకు కోతపెట్టి బీసీలకు కేటాయిస్తారోనన్న ఉత్కంఠ స్థానికుల్లో నెలకొంది. ఏది ఏమైనా గ్రామపంచాయతిలు, మండలపరిషత్, జిల్లాపరిషత్‌లకు పాలకవర్గాలు లేక గ్రామాలలో సమస్యలు తిష్టవేసి, అభివృద్ధి కుంటుపడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో వీలైనంత తొందరగా స్థానిక ఎన్నికలు పూర్తిచేయాలన్న అభిప్రాయం మండల ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## వినాయక నవరాత్రులలో ఆటల పోటీలు.....




మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని ఆనంద పోయెట్రి గ్రేటర్ కమ్యూనిటిలో ఏర్పాటుచేసిన గణ నాధుని వద్ద ఆటల పోటీలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా నర్సింగ్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ సుఖేందర్‌రెడ్డి పాల్గొని గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపి, నర్సింగ్ మాజీ సర్పంచ్ నరసింహ, ఆనంద్ పోయెట్రి గ్రేటర్ కమ్యూనిటి ప్రసిడెంట్ నిలేష్ దూబె, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 53వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న ఎర్రోళ్ల వేణు కుమార్ .....



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః**
వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని ఆరో ఫ్రైడ్ అపార్ట్‌మెంట్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాట నిర్వహించగా ఎర్రోళ్ల వేణు కుమార్ 53వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డు కైవసం చేసుకొవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆ దేవుడి దయతో బాగుండాలని కొరారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలి

### – మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్



మండల కేంద్రంలోని వినాయక మండపాలల్లో పూజలు నిర్వహించిన నాయకులు




**కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు 31):**
ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ కోరారు. వినాయక చవితి పండుగలో భాగంగా నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజైన ఆదివారం మండల కేంద్రంలోని దళితవాడ, గౌడ్స్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ప్రతి ఒక్కరు ఏదో రకంగా ఒత్తిడికి గురవుతున్నారని, ఒత్తిడిని తట్టుకునేందుకు ఆధ్యాత్మిక చింతన మంచి మార్గమని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె రాములు గౌడ్, గ్రామస్థులు బి రవి, శంకర్, రాజు, రమేష్, ఈ రఘునాథ్ గౌడ్, కె ఈశ్వరయ్య గౌడ్, సి లింగం, చిన్న రాజు గౌడ్, సాయి, సి చంద్రశేఖర్, జి సుదర్శన్ గౌడ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 31) : తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు వెల్దండ జైపాల్ రెడ్డి ని ఆదివారం ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, పిరమిడ్ ఛైర్మన్ కోర్పోలు విజయభాస్కర్ రెడ్డి, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య , కడ్తాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్,, తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డిలు పరామర్శించారు. జైపాల్ రెడ్డి తండ్రి ,రామచంద్రారెడ్డి ఇటీవల మృతి చెందారు. దీనితో నాగర్ కర్నూల్ జిల్లా, ఉప్పునుంతల మండలం, తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహించిన ఆయన దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గణనాథుని ఉత్సవాలలో పాల్గొన్న తీగల కృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 31):గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మీర్‌పేట్, జిల్లెలగూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథ మండపాలను మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సందర్శించి విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.ఎల్.ఆర్, మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, సరూర్‌నగర్ మండల మాజీ ఎంపీటీసీ, పోరం మాజీ అధ్యక్షులు సిద్ధల దశరథ్, బాలప్ప, ఓం ప్రకాష్, బాలామణి, భాస్కర్ రెడ్డి, గజ్జల రామచందర్ తదితర నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున గణనాథుని సేవలో పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందారు.





గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31) గణనాథుడి సేవలో బిజె యంసీ నాలుగో వార్డ్ మాజీ కార్పొరేటర్ మంద రవీందర్ రెడ్డి.

# 100 సంవత్సరాల నాటికి వికసిత్ భారత్‌గా తీర్చి దిద్దడమే మోడీ ఏకైక లక్ష్యం...





*మొదటిపేజీ తరువాయి...* జీవించవచ్చని మంత్రి తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యను వ్యాపార సంస్థలు గా కాకుండా జ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను పూర్వవైభవానికి తీసుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకుగాను ఉద్యోగ భరోసా నిమిత్తం ఏటీసీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కులాలకు అతీతంగా విద్యను అభ్యసించాలన్న సదుద్దేశంతో 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా ప్రజలకు నాణ్యమైన జానీ అందించేందుకు పెద్ద మొత్తంలో ఆసుపత్రులను నిర్మించేందుకు అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేస్తే ఏదైనా సాధ్యం అవుతుందన్నారు. సమాజ మార్పులో భాగంగా ఎన్నో సంస్కరణలు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమాజ మార్పులో భాగంగా మారుమూల ప్రాంతాల్లో గురుకులాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ముందుగా సందీపని గురుకుల ఆవరణలో మంత్రి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో, విశ్రాంత ఐఏఎస్ అధికారి, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్(జమ్మూ అండ్ కాశ్మీర్) సతీష్ చంద్ర, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగయ్య, చైర్మన్ పి. వెంకటేశ్వరరావు, సందీపని గురుకులం చైర్మన్ మల్లారెడ్డి, ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన ప్రొఫెసర్స్, డాక్టర్లు లు, తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, ఉత్తమ్ చంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి, రాందాస్, వడ్డే శ్రీనివాస్, బిజెపి నాయకులు ఏకలవ్య ఫౌండేషన్ ఉపాధ్యాయులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





# ఆడిట్ అధికారులపై లంచాల ఆరోపణలు

*మొదటిపేజీ తరువాయి...*

ఆడిట్ అధికారులు ఆర్థిక లోపాలను గమనించినప్పటికీ, సంబంధిత శాఖల నుంచి ముడుపులు తీసుకుని వాటిని నివేదికల్లో ప్రతిబింబించకుండా వదిలేస్తున్నారన్న అనుమానం వ్యక్తమవుతోంది. ఆడిట్ అనేది నిధుల వినియోగంపై నిజానిజాలు బయటపెట్టడానికి జరుగుతుంది కానీ అదే ఆడిట్ కప్పిపుచ్చే సాధనంగా మారితే ప్రజా ధనం రక్షించబడే పరిస్థితి ఎక్కడ అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇందులో ప్రధానంగా జిల్లా ఆడిట్ కార్యాలయంలో ఓ అధికారి వసూళ్లల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. లంచాల అవతారమెత్తిన ఇలాంటి అధికారుల వల్ల వివిధ శాఖల్లో ఎన్నో అక్రమాలు జరుగుతున్నప్పటికి బయటపడటం లేదని పలువురు తెలుపుతున్నారు. ఆ శాఖ ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ వికారాబాద్ ఆడిట్ అధికారులపై ప్రత్యేక నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## కుల్కచర్ల లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..



రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు31.):** బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్రమోదీ అమ్మపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.., బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిల్లయ్య, బీజేపీ జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరెడ్డి, దిశా కమిటీ మెంబర్ జానకి రాం, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం, సందని బిచ్చయ్య సూర్యాకాంత్ ,వెంకట్ రాములు, ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్, పెరుమల వెంకటేష్, ఎంపీటీసీ కో-కన్వీనర్ గాదె మహిపాల్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్, బీజేపీ ఉపాధ్యక్షులు కొండా అంజి రాజు, కార్యదర్శి రామచంద్రయ్య, రాంపూర్ రామకృష్ణ, వెంకటయ్య, అంజి, శివ, నరేష్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్గుల్ చిట్టంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేత

- లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి
- వార్డ్ నాయకులు మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం



**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 30):**
వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 8 (మద్గుల్ చిట్టెంపల్లి )మరియు గుడుపల్లికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి అందజేశారు ఆదివారం సీనియర్ నాయకుడు సిహెచ్ మల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని ప్రతి నిరుపేద ఇండ్లు లేని కుటుంబలకు ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ద్వారా ఇళ్ళు నిర్మించి ఇస్తామని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ సహాయ సహకారంతో వికారాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజల కోసం పరితపించే నాయకుడు ప్రసాద్ కుమార్ అని అన్నారు. వికారాబాద్ కు శాసనసభ్యులుగా ఉండటం ప్రజల అదృష్టం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులు వెంకటయ్య గౌడ్, బంధయ్య రామకృష్ణ రెడ్డి, రాములు లాలయ్య, నర్సిములు,జమిల్, ఈశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తిచేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె. చంద్రకళ సూచించారు. కేంద్ర పథకాల లబ్ధి పొందాలంటే రైతు పేరు ఫార్మర్ లిస్టులో ఉండటం కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఆధార్, భూ యాజమా న్య వివరాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 11 అంకెల ఫార్మర్ ఐడీ జారీ చేస్తుందని వివరించారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌తో సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయాలని ఆమె సూ చించారు. రెవెన్యూ శాఖ నుంచి భూ వివరాలు సేకరించి డేటా సిద్ధం చేస్తామని తెలిపారు.

**ఫార్మర్ రిజిస్ట్రీ ఎందుకు అవసరం?**

పీఎం-కిసాన్ వంటి కేంద్ర పథకాల అమలులో ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. తదుపరి విడత నిధుల మంజూరుకు రైతు పేరు ఫార్మర్ లిస్టులో లేకుంటే డబ్బులు ఆగిపోతాయని కె. చంద్రకళ హెచ్చరించారు. అయితే రాష్ట్ర పథకాలతో ఈ ఐడీకి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు.ఆధార్-భూమి వివరాల్లో సరిపోలిక అవసరంరాష్ట్రవ్యాప్తంగా చిరునామా తేడాల కారణంగా రిజిస్ట్రేషన్‌లో సమస్యలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. అలాంటి వారు వెంటనే మీసేవ కేంద్రాల్లో సరిచేసుకుని నమోదు చేసుకోవాలని సూచించారు.

### స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా
## నూతన కార్యవర్గం కృషి చేయాలి..



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు31.):**
స్థానిక సంస్థ ఎన్నికలలో గెలిపి లక్ష్యంగా నూతన కార్యవర్గం కృషి చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్‌లో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షునిగా రంగరాములు, ఉపాధ్యక్షుడిగా రాములు, కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రాజు, గణేష్ తదితరులను నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నూతన కార్యవర్గం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, రామచంద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రమాదాల నివారణరకు బారికేడ్లు ఎంతో ఉపయోగం

● కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాస్సరి శంకర్ కురుమ

● కందుకూరు గ్రామంలో బారీకేడ్లు ఏర్పాటు

**కందుకూరు, మేజర్‌న్యూస్(ఆగస్టు 31):** రోడ్డు ప్రమాద నివారణకు బారీకేడ్లు ఎంతో ఉపయోగంగా ఉంటాయని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వస్పరి శంకర్ కురుమ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దాల దశరథ కురుమ అన్నారు. ఆదివారం మండలంలోని కందుకూరులో కురుమ సంఘం టౌన్ అద్యక్షుడు పాముల శ్రీశైలం, ఎగ్గిడి రాజులు సంయుక్తంగా గ్రామ పంచాయతీ వద్ద బారీకేడ్ల ఎర్పాటుకు స్వచ్చంధంగా ముందుకు వచ్చారు. ఈ మేరకు కందుకూరు సీఐ సీతారాం, కురుమ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి వాహన దారుడు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎగ్గిడి సత్తయ్య, కురుమ సంఘం మండల అధ్యక్షులు అచ్చన పాండు కురుమ,ప్రధానకార్యదర్శి సిద్దాల శ్రీను,మండల యూత్ అధ్యక్షుడు జగదీశ్వర్, పెద్ద కురుమ ఎగ్గిడి పెద్ద ఐలయ్య,శలువోజి కందడి చంద్రయ్య, ఉపాధ్యక్షులు ఎగ్గిడి ఐలయ్య, కోశాధికారి



కందుకూరులో బారీకేడ్లను ప్రారంభిస్తున్న సీఐ, కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఏకుల మల్లేష్, సంయుక్త కార్యదర్శి మోట్ రమేష్, మహేశ్వరం అధ్యక్షులు పొల్కం బాలయ్య, చైతన్య యూత్ అధ్యక్షుడు రమేష్, పాముల కృష్ణ, కందడి నర్సింహా, ఎగ్గిడి గణేష్, శంకర్ వెంకటేష్, మోట్ జంగయ్య, పాండు, లక్ష్మయ్య, దన్నే శ్రీశైలం,పాండు,రవిందర్, ప్రశాంత్, మల్లేష్, అనిల్,శ్రీకాంత్,కుమార స్వామి, శేఖర్,మహేందర్, ఇమ్మిడి శ్రీకాంత్, యోగేంద్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి కృషి చేయండి

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):**
ఇందిరాగాంధీ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఇటీవలే మట్టి తవ్వకాల్లో స్వయంభు వెలిసిన ఆంజనేయ స్వామి విగ్రహానికి ఆలయ నిర్మాణం చేపట్టాలని కాలనీ ప్రజలు సొసైటీ కమిటీ సభ్యులను కోరారు. ఈ మేరకు ఆదివారం ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ సభ్యులతో స్థానిక ప్రజలు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసి, వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి, ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో స్వయంభుగా వెలిసిన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సొసైటీ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. సొసైటీలో అమ్మవారి దేవాలయము మినహాయించి కాలనీలో ఎలాంటి ఆలయాలు లేవని, కమిటీ సభ్యులు గ్రహించి, ఇందిరాగాంధీ సొసైటీలో భవిష్యత్తులో వినాయకుడి ఆలయం, నవగ్రహాలు, నాగదేవత, అయ్యప్ప స్వామి, తదితర దేవుళ్ళ ఆలయ నిర్మాణాలు చేపట్టే విధంగా, 1000 నుంచి 2000 గజాల స్థలాన్ని కేటాయించే విధంగా కృషి చేయాలని కాలనీ ప్రజలు కమిటీ సభ్యులను కోరారు. సొసైటీ లో ఉన్న సభ్యులందరూ కలిసి




ఆంజనేయస్వామి కృపతో విగ్రహం వెలసిన చోటే ఆలయ నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు. ఆలయ నిర్మాణంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా కమిటీ సభ్యులతో సహా కాలనీ ప్రజలందరూ సహకరించి ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్లప్ప, స్థానిక ప్రజలు శ్రీకాంత్, వీరేష్, శివ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి పూజలతో గణపతి హోమం

**బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 31):** మీర్ పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్‌లో గణనాథుని హోమంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రుల 5వ రోజు భాగంగా మీర్‌పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ సిర్ల హిల్స్ కాలనీ రోడ్ నెం. 2లో ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి పూజలు, గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, లక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే తల్ల శ్రీనివాస్ గౌడ్ సుమిత్ర, బోజూ దేవానంద్ పల్లవి, రామచంద్రయ్య సుశీల, పెంటయ్య పద్మ, సాయి నికితా, రాము మమతా, సంగీత, అనిత, శ్యామల, సురేష్తో పాటు కాలనీ వాసులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ... "గత 11 ఏళ్లుగా శ్రీమాతా ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ గణనాథుని ప్రతిష్ఠించి, యజ్ఞ హోమాలు, అన్నదానాలు చేస్తూ భగవంతుని పూజలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అందులో మమ్మల్ని భాగస్వాములను చేసినందుకు కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు, భగవంతుడు అందరికి సుఖశాంతులు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. కార్యక్రమం జై బోలో గణపతి మహరాజ్ కి జై నినాదాలతో మార్మోగిందినీ కొనియాడారు.





# రాహుల్‌గాంధీ ప్రధాని మోడీకి వెంటనే క్షమాపణ చెప్పాలి



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31) :**
ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశప్రజలకు, ప్రధాని మోడీకి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్యక్రిష్ణగౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు నగరంలో ధర్నా కార్యక్రమంకు కార్యకర్తలతో కలిసి వెళ్తుండగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఇంల్లో వారిని హౌస్ అరెస్టు చేశారు. ముందస్తుగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీపై, అతని తల్లిపై అనుచిత, అవమానకరమైన వ్యాఖ్యలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేతలు చేశారని, దీనివల్ల దేశ ప్రజల, బీజేపీ శ్రేణుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. మహిళ, మాతృమూర్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల కాంగ్రెస్‌కు గౌరవం ఉండదని, ఈ సంఘటనతో రుజువైందన్నారు. మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని, దేశంలోని మహిళమణులు, బీజేపీ శ్రేణులు తగిన విధంగా కాంగ్రెస్ నేతలకు గుణపాఠం చెప్పుతారని ఆమె హెచ్చరించారు.

# మన్ కి బాత్‌ను ప్రతి ఒక్కరు వీక్షించాలి


మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజేపి నాయకులు

**కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు31):** ప్రధాన మంత్రి నరేంద్రమోడి నిర్వహిస్తున్న మన్‌కి బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా వీక్షించాలని కొందుర్గు మండల బిజేపి అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి కోరారు. ప్రధాన మంత్రి ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహిస్తున్న మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, నూతన ఆవిష్కరణలు, వివిధ రంగాల్లో దేశప్రజలు కీర్తి గడిస్తున్న అంశాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడి తన మనసులోని భావాలను వ్యక్త పరుస్తూ తన సందేశాన్ని దేశ ప్రజలకు అందజేయడం అత్యంత ఆనందయాకమని అన్నారు. ప్రధాన మంత్రి మన్‌కి బాత్ కార్యక్రమాన్ని యువత, విద్యార్థులు తప్పక విక్షించాలని అన్నారు. కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందూరి మనోహర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, సందీప్, నిరంజన్, భరత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక గణేశ్ మండలి 27వ వార్షికోత్సవం


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31):**
పట్టణంలోని 18వ వార్డులో గల భాగ్యనగ ర్ కాలనీలో శ్రామిక గణేశ్ మండలి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలు ఈ ఏడాదితో 27 వసంతాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం శ్రామిక గణేశ్ మండలి వద్ద ప్రముఖ పౌల్ట్రి పారిశ్రామిక వేత్త పాతూరి వెంకట్రావ్, కార్మిక నేత పినపాక ప్రభాకర్, మాజీ ఎంపిపి వన్నాడ ప్రకాశ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. షాద్‌నగర్ పట్టణంలో నివాసం ఉండే పలు పరిశ్రమల కార్మికులంతా ఏకమే 27 ఏళ్ళుగా శ్రామిక గణేశ్ మండలి పేరుతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వినర్ పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికుల ఐక్యతకు శ్రామిక గణేశ్ మండలి వేడుకలే నిదర్శనమన్నారు. ఈ వేడుకల్లో కార్మికుల కుటుంబాలు కలసి మెలసి ఎంతో స్నేహబావంతో పండుగలను నిర్వహించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సేన నాయకులు చంద్రశేఖరప్ప, చందు, లక్ష్మణ్ రావు, వేణుగోపాల్ నాయుడు, ఆనందరావు, రాములు, ఈశ్వర్ రావు, రామ్మోహన్‌రావు, అచ్యుత్ రావు, కరుణాకర్, అప్పన్న, ముత్తు, బోగేశ్వర్ రావు, రామకృష్ణ, వాసుదేవ్, అప్పలనాయుడు, గౌరీ నాయుడు, జోగి నాయుడు, పోలి నాయుడు, అప్పారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు బొజ్జ గణపయ్యలను దర్శించుకున్న మాజీ మేయర్





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 31): బడంగ్ పేట్ కార్పొరేషన్ లోనీ పలు డివిజన్లో గణనాథులను భక్తిశ్రద్ధలతో మాజీ మేయర్ పారిజాతా రెడ్డి దర్శించుకున్నారు. మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4, 5,24, 26వ డివిజన్లలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటైన పలు వినాయక మండపాలను మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తోపాటు ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సందర్శించి ఆ గణేష్ లనుఇ మనస్ఫూర్తిగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు భక్తులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి, నవరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న కాలనీ వాసులను అభినందించారు. అనంతరం కొన్ని మండపాల దగ్గర విశేష అన్నదాన కార్యక్రమాల్లో హాజరయ్యారు. ఈకార్యక్రమంలో వినోద్ నాయక్, కాలనీ ప్రెసిడెంట్లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన నైపుణ్యతలు సాధించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరువ






**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30) :** ఇంజనీరింగ్‌లో చేరిన విద్యార్థులు ఈ నాలుగు సంవత్సరాలు పాఠ్యాంశాలపై నైపుణ్యతలు సాధించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ సురేష్ కుమార్ లోఖండే, ప్రొఫెసర్ ఎం.వెంకట్ దాస్‌లు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బి.ఈ ఫ్రెషర్స్ విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రారంభ్-2026 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో చేరగానే ఉద్యోగాలు రావని దానికి తగిన విధంగా నైపుణ్యత అందిపుచ్చుకోవాలని సూచించారు. నాలుగు సంవత్సరాలు క్రమశిక్షణతో ఆధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాల పట్ల అవగాహణ పెంపొందించుకోవాలని, నైపుణ్యత ఉన్నప్పుడే మెరుగైన ఉపాధి అవకాశాలు అని తెలిపారు.

అంతకు ముందు ప్రత్యేక అతిథి కార్టేవా అగ్రిసైన్స్ హెచ్ ఆర్ లీడర్ డాక్టర్ విశ్వనంద్ పట్టార్ పాల్గొని విద్యార్థులకు పలు అంశాల పట్ల అవగాహణ కల్పించారు, అనంతరం కెపిఆర్ఐటీ చైర్మెన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చేర్పించగానే తమ బాధ్యత తీరిందని అనుకోవద్దని, విద్యార్థులు జీవితంలో రాణించే విధంగా యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు తమ తోడ్పాటును అందించా లని సూచించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమా ల ద్వారా, ఏ ఇతర వ్యాపకాలతో సమయం వృదా చేసుకోవద్దని, నూతన ఆవిష్కరణలు చేపట్టే విధంగా నైపుణ్యతలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేపిఆర్ఐటి వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్య శ్రీ, బోర్డు సభ్యులు జీవికె రెడ్డి, కెపిఆర్ఈఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో గణపయ్యకు ఘనంగా పూజలు

- విద్యార్థులు సుఖసంతోషాలతో ఉండాలి
- ప్రిన్సిఫాల్ రాజేశ్వరి



మాట్లాడుతున్న ప్రిన్సిఫాల్ రాజేశ్వరి



పెద్దేముల్ మండల కేజీబీవీలో గణ నాథుడికి పూలు చేస్తున్న ఉపాధ్యాయులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 31)ః**

పెద్దేముల్ మండల మారేపల్లి గ్రామ శిశారులోని కస్తూరీభా గాంధీ(కేజీబీవీ) గురుకుల పాఠశాలల్లో ఐదవ రోజు అదివారం గణ నాథుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు ఉదయం. సాయంత్రం విద్యార్థులు, ఉపాద్యాయులు ప్రత్యేక పూజలు చేసి నైవేధ్యం పమర్పించారు.. అనంతరం విద్యార్థుణీలకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. విద్యార్థులతో పాటు ఉపాద్యాయులు సుఖసంతోషాలతో ఉండాలని, గత ఏడాది కంటే ఈ ఏడాది 10వ తరగతి, ప్రథమ, ధ్వితియ సంవత్సరం కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెరుగాలంటు ప్రినిఫాల్ రాజేశ్వరి గణ నాథుడి ఆశిర్వాదం ఉండాలని కోరారు.అనంతరం ప్రినిఫాల్‌తో పాటు పలువురు ఉపాద్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవ భక్తి ఉండాలన్నారు. జిల్లాలోనే 10వ తరగతిలో ఉతీర్ణశాతం మొదటి స్ధానం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిఫాల్ రాజేశ్వరితో పాటు ఉపాద్యాయులు, విద్యార్థిణీలు తదితరులు పాల్గోన్నారు.

# గణ నాథుడి నిమర్జనాలు ప్రశాతంగా జరుపుకోవాలి

## - ఎస్ఐ వేణుకుమార్



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో గణ నాథుడికి పూజలు చేస్తున్న ఎస్ఐ వేణుకుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 31)ః**

ఐదవ రోజుల పాటు పూజలు అందుకున్న గణ నాథుడి నిమర్జనాలను భక్తులు ప్రశాతంగా జరుపుకోవాలని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ అన్నారు. శనివారం రాత్రి పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో బోజ్జ గణపయ్యకు పూజలు చేశారు. అనంతరం పలు గ్రామాలల్లో పర్యటించి వినాయక మంతపాలు సభ్యులు, గ్రామ ప్రజలతో మాట్లాడుతూ మధ్యాహ్నం 3 గంటలకు వినాయక నిమర్జనాలు ప్రారంభం చేసి,రాత్రి 10 గంటల వరకు నిమర్జనాలు పూర్తి చేయాలన్నారు. కుల మతం బేదం లేకుండా అందరు కలసి మెలసి పండుగలు జరుపుకోవాలన్నారు. డిజేలకు అనుమతులు లేవన్నారు.

డీజేలు పెడితే వాటిని సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భజనలు, కోలాటలతో నిమర్జనాలు జరుపుకోవడం ఎంతో బాగుటుందన్నారు. నిమర్జనంలో ఎవరు గొడవలకు దిగరాదన్నారు. గొడవలకు దిగి పోలీస్ కేసులు చేసుకోని ఇబ్బందులకు గురి కావద్దని తెలియచేశారు.వారితో పాటు మంబాపూర్‌మాజీ సర్పంచ్ శ్రావణ్‌కుమార్, ఉప్పరి నర్సిములు తదితరులు పాల్గోన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ వేణుకుమార్

తాండూరు పట్టణాన్ని శుభ్రమైన పట్టణంగా పెట్టడంలో

# కార్మికుల పాత్ర కీలక మైనది

- వారిని అభినందించ వాల్సిందే ...
- మున్సిపల్ కమిషనర్ యాదగిరి వెల్లడి



కార్మికులకు జాకెట్స్ పంపిణీ చేస్తున్న కమిషనర్

**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 31)** తాండూరు పట్టణాన్ని శుభ్రమైన పట్టణంగా ఉంచా వాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని, వారిని అభినంది చావాల్సిందే అని తాండూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం నాడు ముపై మంది కార్మికులకు జాకెట్లు పంపిణీ చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచావాల్సిన బాధ్యత వారి పై ఉన్నదని అన్నారు మున్సిపల్ కార్మికులుగా ప్రజలు వీరిని గుర్తించడానికే జాకెట్స్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు కార్మికులు ప్రతి వార్డు తిరుగుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలి అని అన్నారు. కార్మికులు ప్రజల మన్నలను పొందాలి అని కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ డిఈ మణిపాల్, ఏఈ ఖాజా ఉషన్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానీటరీ ఇన్స్పెక్టర్స్ వెంకటయ్య, ఉమేష్, జవాన్లు శ్రీనివాస్, వీరన్న, అశోక్, పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ప్రోగ్రాంలో పాల్గొన్న ఆర్‌బిఓఎల్ ప్యాక్టరీ అధినేత శ్రీనివాస్ రెడ్డి

## మంత్రి దర్మేంద్రను సన్మానం చేసిన బుయ్యని



కేంద్ర మంత్రిని సన్మానం చేసిన శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 31)** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జీన్ గుర్తి గ్రామం దగ్గర గల ఏకలవ్య పౌండే షన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన ప్రోగ్రామ్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ జరిగిన గురుకుల నూతన భవన ప్రారంభం కార్యక్రమంలో కేంద్రమంత్రి దర్మేంద్ర ప్రధాన్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొని కేంద్ర మంత్రి దర్మేంద్ర ను సన్మానించారు.

# పీర్జాదిగూడలో వినాయక మండపాలను సందర్శించిన తుంగతుర్తి రవి..



**మేడిపల్లి,మేజర్ న్యూస్(ఆగస్టు 31):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్‌వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో పీర్జాదిగూడ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగాలని, యువత కూడా అభివృద్ధి పదంలో నడవాలని, పర్యావరణాన్ని కాపాడుతూ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు, యూత్ సభ్యులు, సంఘ ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యకు శ్రీకారం ఎం ఈ ఓ పాండు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 31) : పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని ఎంఈఓ పాండు అన్నారు.అందులో భాగంగా ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది2025,26, విద్యా సంవత్సరం నుంచి చే పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు ప్రభుత్వంశ్రీకారం చుట్టింది. ఈ మేరకు గత కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన పాఠశాల విద్యను అందించే క్రమంలో ఆమనగల్లు మండలం కోనాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతుల్లో ప్రవేశం పొందగోరు విద్యార్థులు నాలుగు సంవత్సరాల నుండి ఆపై వయసు ఉన్నవారు అర్హులని ఆయన చెప్పారు .ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్చర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్చర్ ,ఆయా పోస్టులకు కోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ పాండు కోరారు. సెప్టెంబర్ 6వ తేదీ లోపు స్థానిక మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఇన్స్ట్రక్చర్ పోస్టుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందినవారు అర్హులని, ఆయా పోస్టులకు ఏడవ తరగతి చదివిన వారు అర్హులని ఆయన సూచించారు. 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు వయసున్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కోరారు. దరఖాస్తు దారులు ఆమనగల్లు మండల కేంద్రము లోనిఎంఆర్ సి భవనంలో అందజేయాలని సూచించారు.

# నేటి నుండి అక్టోబర్ 31 వరకు పంటల నమోదు కార్యక్రమం వివరాలు వెల్లడించిన ఏవో శ్రీనివాస్ గౌడ్

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 31) రైతులు తాము సాగుచేసిన పంటల వివరాలను నేటి నుండి అక్టోబర్ 31 లోపు క్షేత్ర పరిశీలనకు వచ్చే వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు విధిగా తెలపాలని ఆమన గల్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. పంటల నమోదు తోనే ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి పంటల ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుంది ఆయన వెల్లడించారు. ఈ మేరకు పంటల న మోదు కార్యక్రమం వివరాలను ఆదివారం వెల్లడిస్తూ. మండలంలోని ఆమనగల్లు, ఆకుతోటపల్లి, పోలేపల్లి, రామునుంతల, 4 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని గ్రామా లు, తండాలలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆయా క్లస్టర్ ఏ ఈ ఓ లు క్షేత్ర పరిశీలన చేసి సర్వే నెంబర్ల వారిగా ప్రభుత్వానికి నివేదించడం



జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంటల ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు వీలు తోపాటు, ప్రభుత్వం ద్వారా రైతు భరోసా, ఇతర పథకాలకు అనుసంధానం చేయడం జరుగుతుం దని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలు, తండాల రైతులంతా సెప్టెంబర్1 నుండి అక్టోబర్ 31 లోపు క్షేత్ర పరిశీలనకు వచ్చే వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లకు పంటల వివరాలను తెలిపి నమోదు చేసుకోవాలని ఏవో శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)

గణపతి నవరాత్రుల సందర్భంగాబండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని పద్మశాలి కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం సభ్యులు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి గణపతి నవరాత్రులను నిర్వహించమన్నారు. నవరాత్రుల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. గణనాథుడు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, ఉపాధ్యక్షులు వృదయ్ కుమార్ నేత , గద్దె శంకరయ్య నేత, ప్రధాన కార్యదర్శులు రాపోలు అశోక్ నేత , అంకం గోపాల్ నేత, కోశాధికారి గాజుల రమేష్, ప్రధాన సలహాదారులు జక్క దుర్గేష్ ,గాజుల అనంతస్వామి, దాసరి నాందేవ్, శిరాందాస్ బుచన్న, సభ్యులు , నాగ శేఖర్, సతీష్, నన్న రమేష్, గజం నరసింహ, బిట్లా పాపయ్య , విశ్వనాథ్, శెట్టి అశోక్ ,ఎస్. సురేష్ కుమార్, మనోహర్, శ్రీను, సుబ్రహ్మణ్యం, నామాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 125వ మన్‌కి బాత్ కార్యక్రమం.....

మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః ప్రధాన్‌మంత్రి నరేంద్రమోది 125వ మన్‌కి బాత్ కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని బూత్ నెంబర్ 58లో బిజెపి నాయకులు కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితులలో మన సైనికుల చేస్నున్నటువంటి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు యువత క్రీడల్లో పాల్గొనాలని, ముందుకు రాణించాలని అన్నారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ డే గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరెందర్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సి. బీరప్ప మాజీ కో అప్షన్ మెంబర్ జె. సిద్దప్ప, మాజీ ఎంపిటీసి. ఎం. రాఘువరెడ్డి, రాష్ట్ర ఎస్సి మోర్చా సలహాదారు పక్కనాటి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ ప్రసిడెంట్ రాజేశ్, వర్కింగ్ ప్రసిడెంట్ రేఖ ఆనంద్‌రావు, బి. శివకుమార్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాలాపూర్ బడా గణేశున్ని దర్శించుకున్న బిజెపి నాయకులు

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):** ప్రఖ్యాతిగాంచిన బాలాపూర్ బడా గణేశున్ని మామిడిపల్లి బిజెపి నాయకులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాపూర్ గణేష్ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ లిక్కి విజేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం సెక్రటరీ ఈరంకి విశ్వనాథ్ గౌడ్, వరికుప్పల సురేష్ రాజ్ బాలాపూర్ గణనాథున్ని దర్శనం చేసుకుని, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. బాలాపూర్ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2028 సంవత్సరంలో బిజెపి అధికారంలోకి రావాలని బాలాపూర్ బడా గణేశున్ని వేడుకున్నామని తెలిపారు.

# కొండారెడ్డిపల్లిలో గణనాథునికి ప్రత్యేక పూజలు



కొండారెడ్డిపల్లిలో గణేషుని మండపంలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్

కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31):

కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని నిమజ్జనం సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేషుని కరుణ, కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని దేవున్ని వేడుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను భక్తులకు పంపిణి చే శారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉదయ్‌కుమార్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీశైలం, అరవింద్, శ్రీశైలంయాదవ్, ఆసిఫ్, సాయి, భాస్కర్, చింటు, భక్తులు పాల్గొన్నారు.

# నవ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం.....



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః**

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మనికొండ మున్సిపల్‌లోని నవజ్యోతి యువజన సంఘం ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అనేక మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలి

## కేంద్ర మంత్రిని కోరిన ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(ఆగస్టు 31):** తాండూరు నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....జిల్లాలోని వెనకబడ్డ నియోజ క వర్గం తాండూర్ అని తాండూరు ప్రాంతానికి దేశంలోని వివిధ రాష్ట్రాల లకు చెందిన వలస కార్మికులు అధికంగా రావడంతో తాండూరు నియోజక వర్గానికి కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.



# నిమజ్జనం వేళ జాగ్రత్తలు తప్పనిసరి

## చెరువుల వద్ద పిల్లలను దూరంగా ఉంచాలని అధికారులు సూచనలు



శామీర్ పేట సీఐ శ్రీనాథ్



తూము కుంట మున్సిపాలిటీ
కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈనెల 27న ప్రారంభమై సెప్టెంబర్ 6 వరకు కొనసాగుతున్నాయి. అనంతరం జరగనున్న విగ్రహా నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా ముగిసేందుకు అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో చెరువుల వద్దకు అధిక సంఖ్యలో ప్రజలు చేరే అవకాశమున్నందున పోలీసులు, మున్సిపల్ అధికారులు, విద్యుత్, వైద్య, ఆరోగ్య శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ముఖ్యంగా నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో గజ ఈతగాళ్లను తప్పనిసరిగా నియమించాలని సూచించారు. భారీ విగ్రహాలను వాహనాలపై ఎక్కించడం కష్టసాధ్యమని, అందుకోసం ఎక్కువమంది అవసరమవుతారని, వీలైతే చిన్నపాటి క్రేన్ల సహాయంతో ఎక్కించాలని అధికారులు సూచించారు. ప్రతి వాహనంలో ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని, విగ్రహాలను పట్టుకోవడం లేదా తీర్థ ప్రసాదాల పంపిణీ వంటి బాధ్యతలను పిల్లలకు అప్పగించరాదని హెచ్చరించారు. వాహనాలు కుదుపుకు గురైన సందర్భంలో పిల్లలు పడిపోయే ప్రమాదం ఉందని, కాబట్టి పెద్దలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాలను తప్పనిసరిగా క్రేన్ సహాయంతోనే నిమజ్జనం చేయాలని అధికారులు స్పష్టం చేశారు.

శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ,.. వినాయక ఊరేగింపులో ప్రమాదకర నృత్యాలు చేయరాదని, డీజేల దగ్గరగా ఉండరాదని హెచ్చరించారు. అధిక శబ్దం వల్ల గుండె లయ తప్పే ప్రమాదం ఉందని చెప్పారు. ఊరేగింపుల సమయంలో రహదారులపై క్రిందికి వేలాడుతూ ఉండే విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందని, వాటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపులో మద్యం సేవించడం పూర్తిగా నిషేధమని, రోడ్డు పక్కన ఉన్న భవనాలపై కూర్చుని ఉత్సవాలను వీక్షించరాదని హెచ్చరించారు. అనుకోని సంఘటన జరిగితే వెంటనే 100 లేదా 108కు కాల్ చేయాలని సూచించారు.

తూముకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ,.. చెరువుల్లో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున ప్రజలు నేరుగా చెరువులోకి దిగరాదని, విగ్రహాలను మున్సిపాలిటీ సిబ్బందికే అందజేయాలని సూచించారు. పూజ సామాగ్రిని చెరువులో వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెత్త డ్రమ్ముల్లో వేయాలని, చెరువు పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు.

అదే విధంగా అధికారులు నిమజ్జనం ప్రదేశాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం, క్రిందికి వేలాడుతున్న తీగలను సవరించడం, రోడ్డు పక్కన ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. లోతైన ప్రదేశాలకు వెళ్లరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు చిన్నపిల్లలను పెద్దలు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని పిలుపునిచ్చారు.



చెరువులో.. నిమజ్జనమవుతున్న గణనాథులు...

# తాండూరులో వైభవంగా వినాయక నిమజ్జనం...

## నిమజ్జనంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం, ఎమ్మెల్యే బుయ్యని, తదితరులు



నిమజ్జనం కార్యక్రమంలో మాట్లాడుతున్న పట్నం,బుయ్యని.

**తాండూరు, మేజర్ న్యూస్( ఆగస్ట్ 31):**
తాండూరు పట్టణంలో ఆదివారం నాడు వినాయకుల నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఐదు రోజుల పాటు వినాయకులను ప్రతిష్టించి ఆదివారం నాడు నిమజ్జనం చేశారు.పట్టణంలోని ప్రధాన విధుల తోపాటు మున్సిపాల్టీలోని 36 వార్డులల్లో వినాయకులను పెద్ద ఎత్తున ప్రతిష్ఠించారు. నిమజ్జనం రోజైన ఆదివారం నాడు మధ్యాహ్నం నుంచి వినాయకుల తరలింపు శోభాయాత్ర ప్రారంభం అయింది.పట్టణంలోని బద్రేశ్వర చౌక్‌లో హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు రాజ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి



మాట్లాడుతూ తాండూరులో ఇప్పటి మాదిరిగానే వినాయక చవితి నిమజ్జనం వేడుకలను ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.హిందూ ఉత్సవ సమితి భవన నిర్మాణం కోసం నిధులు ఇస్తానని ఆయన వెల్లడించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ఉత్సవ సమితి భవనంకు ఇప్పటికే యాభై లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

మునుముందు కూడా మరిన్ని నిధులు ఇస్తానని ఆయన అన్నారు,గతంలో పాలకులు స్టేజీలపై ఎన్నో హామీలు ఇచ్చారని కానీ అమలు చేయలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి దేవాదాయ శాఖ అనుమతితో పెద్ద మొత్తంలో నిధులు తెస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణం పురుషోత్తం రావు,డాక్టర్ సంపత్ కుమార్,మురళి కృష్ణ గౌడ్,లక్ష్మారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి,బంటు వేణుగోపాల్,గడ్డల రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చందుపట్ల వెంకటరెడ్డి విజయం

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 31):



ఘట్‌కేసర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఘట్‌కేసర్ పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి విజయం సాధించారు.ఆదివారం ఘట్‌కేసర్ పట్టణంలో ని సంఘ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించగా ప్రత్యర్థి కందకట్ల మాధవరెడ్డిపై 82 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ప్రధాన కార్యదర్శిగా కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పలుగుల శ్రీకాంత్ రెడ్డి, సుడి శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కంభం లక్ష్మారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బిరెడ్డి రవీందర్ రెడ్డి ఎన్నుకున్నారు.

# బోడుప్పల్ టెలిఫోన్ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినా మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి



**మేడిపల్లి, మేజర్ న్యూస్(ఆగస్టు 31):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెలిఫోన్ కాలనీ 60 ఫీట్ రోడ్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వజ్ర హాస్పిటల్ డాక్టర్ ప్రకాష్ జనరల్ ఫిజీషియన్ ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ సేవలు,శ్రాన్వి డయాగ్నోసిస్ సర్వీసెస్ డయాగ్నోసిస్ సేవలు, మందుల పంపిణీ,డాక్టర్ అనుస్ డెంటల్ అండ్ కాస్మటిక్ ఫ్రీ డెంటల్ చెక్ అప్ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో టెలిఫోన్ కాలనీ వాసులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏ ప్రభాకర్ రెడ్డి ,బి.మహేందర్,ధర్మేందర్ రెడ్డి,రమేష్ గౌడ్, ఆర్మీ వెంకటేష్, రుద్రారం గిరి, బానుమూర్తి, విట్టల్, రమేష్.జి నరసింహ,పి.బాలరాజ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, బిక్షపతి,రామ్ చందర్, రాజశేఖర్, పి శేఖర్, వెల్డింగ్ రాజు, ప్రతాప్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపిని - పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31) :**
అన్నం పరబ్రహ్మ స్వరూపినని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో సూర్య యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో వినాయకుని దర్శించుకోని దాతలు అల్వాల దర్శన్ గౌడ్, అల్వాల గౌరీష్ గౌడ్ లు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజ లందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అన్ని దానాలకన్న అన్నధానం ఎంతో గోప్పదని అన్నారు. వినాయకుని మండపాల వద్ద నిర్వహిస్తున్న అన్నదానంతో ఎంతో మంది ఆకలి తీరుతుం దని తెలిపారు. అనంతరం అన్నదాతలను శాలువాతో సత్కరించా రు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, నల్లవెల్లి రమేష్, బిక్కునాయక్, బాలగోని శంకర్ గౌడ్, యంజాల భాస్కర్ గౌడ్, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, జంగయ్య యాదవ్, ఓరుగంటి హరీష్, అల్వాల వెంకటేష్ గౌడ్, అంజద్ ఖాన్, సింగారం మహేష్, రాధారం యాదగిరి, తౌర్య నాయక్, రాంరెడ్డి, రమేష్, సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, సభ్యులు యంజాల శివ, బాత్కుల శ్రీకాంత్, అల్వాల సంతోష్ గౌడ్, శ్రీకాంత్, రాఘవేందర్ రెడ్డి, చిరంజీవి, లోకేష్, భవాని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో మహిళలకు 50% సీట్లు కేటాయించాలి...




- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య...
- బోడుప్పల్లో 341వ వారం అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పన

**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (ఆగస్టు 31):** రానున్న స్థానిక ఎన్నికల్లో మహిళలకు 50% శాతం సీట్లు కేటాయించాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 341వ ఆదివారం జ్ఞానమాల సమర్పణ ఘనంగా జరిగింది. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు 50% శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటికి దిగాలని పలు రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. మహిళలకు ప్రాధాన్యత కల్పించినపుడే గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య,సవరపు బయన్న,యేసు రాజు, ఎమ్మార్పీఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి చిన్నింగాల్ల శ్రీకాంత్, మైసగల జానీ,వై శ్రీను, మేస్త్రి శ్రీనివాస్,సగ్గు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు రాక మంచాన పడ్డతాజ మాజీ సర్పంచ్

- అప్పుల ఉభిలో కొట్టుమిట్టాడుతూ...
- చదువుకు దూరమైన బిడ్డలు.
- బిల్లులు ఇప్పించాలనీ వేడుకోలు.


లక్ష్మయ (ఫైల్‌ఫోటో)

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు31)** ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు,మరో వైపు చేసిన పనులకు ప్రభూత్వ బిల్లులు రాక గత ఆరు నెలలుగా ఆసుపత్రుల చుట్టు తిరిగి తిరిగి వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇంటిలోనే మంచాన పడ్డ ఓతాజ మాజీ సర్పంచ్ ధీన గాధఅందరికి కళ్ళ నీళ్ళు తెప్పిస్తున్న సంఘటన మండలంలోని మల్లిఖార్జునగిరి గ్రామ పంచాయతిలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి.2019 స్థానిక సంస్థల ఎన్నికలలో మల్లిఖార్జునగిరి సర్పంచ్‌గా ఎన్నికైనారు అప్పట్లో గ్రామాభి వృద్ధికి గాను సుమారు 45 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టారు, నియేజకవర్గపు అభివృద్ధి నిధుల నుండి 5లక్షలతో సి.సి,రొడ్డులు,12 లక్షలతో వైకుంటా దామము నిర్మాణాలు చేపట్టారు ఎంతకు బిల్లు రాకపోవడం,తీవ్ర మనస్థాపంతో అనారోగ్యానికి గురై మంచాన పడ్డాడు,ఉన్న ఆస్తులను కుదువ పెట్టి,భార్య మెడలోని బంగారాన్నిసైతం కుదువ పెట్టి వైద్యం చెపించుకున్న ఆరోగ్య సహాకరించక పోవడంమరోవైపుచేసిన పనులకు గాను బిల్లులు రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైనాడు,తన ఇద్దరు కుమారుడు,కూతురు ఉన్నత చదువలకు సైతం డబ్బులు లేక ఇంటివద్దనే ఉన్నారనీ తనపై దయ తలచి తనకు వచ్చే ప్రభూత్వ నిధులైనా ఇప్పించాలనీలక్ష్మయ్య,తన భార్య మల్లమ్మలు అధికారులకు ,ప్రకజాప్రతినిధులకు వేడుకుంటున్నారు.

# మద్యం తాగి వేధిస్తున్న భర్తను హతమార్చిన భార్య....



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు31):** మద్యం తాగి వేధిస్తున్న భర్తను భార్య హతమార్చిన సంఘటన మోమిన్ పెట్ మండల పరిధిలో కేసారం గ్రామంలోని వెంచర్‌లో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బంటారం మండలం రొంపల్లి గ్రామానికి చెందిన భార్యా భర్తలు కురువ కుమార్ మరియు అతని భార్య కురువ రేణుక తన ఇద్దరు పిల్లలతో కలిసి కేసారం గ్రామంలోని సత్యనారాయణ రాజు కి చెందిన సర్వే నంబర్ 26లో గల వెంచర్‌లో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. మద్యానికి బానిస అయినా కుమార్ ప్రతిరోజు తాగి వచ్చి ఇంట్లో భార్య రేణుకను వేధిస్తూ ఉండేవాడు. పలుమార్లు మద్యం తాగి వచ్చిన కుమార్ తన భార్య రేణుకతో గొడవపడేవాడు. దీంతో విసిగిపోయిన రేణుక ఆదివారం ఉదయం 9 గంటల టైంలో తాగి ఉన్న కుమార్ పై కారంపొడి చల్లి మెడకు కేబుల్ వైర్ మరియు చీరతో ఉరివేసి హత మార్చింది. కేసారం గ్రామానికి చెందిన వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునీ, సంఘటన స్థలాన్ని పరిశీలించి హత్యకి గల కారణాలను రేణుకను అడిగగా మద్యానికి బానిస అయిన తన భర్త కుమార్ తనను ప్రతిరోజు తాగి వేధిస్తున్నాడని, విసిగిపోయి తన భర్తను హతమార్చాలని నిర్ణయించుకొని హత్య చేసినట్టు తెలిపింది. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పదవి విరమణ పొందిన నర్సింగ్ రావును

## సన్మానించిన జిహెచ్ఎంసి కమిషనర్




గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31) జిహెచ్ఎంసి లో 44 సంవత్సరాలు సేవలందించి శనివారం పదవి విరమణ పొందిన మాడబోయిన నర్సింగ్ రావు ముదిరాజ్ ను కమిషనర్ ఆర్.వి కర్నన్ ఐఏఎస్ సన్మానించి అభినందించారు. ఈ మేరకు నర్సింగరావు ముదిరాజ్ మాట్లాడుతూ తన 44 సంవత్సరాల పదవి కాలంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాను అని గుర్తు చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో సకల జన సమ్మెలో పాల్గొని తెలంగాణ సాధనకు కృషి చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉద్ఘాటించారు. తన పదవి విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో ముగ్గురు తహాశీల్దార్ల బదిలీ....




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31): జిల్లాల ముగ్గురు తహసీల్దార్ల ను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్లో సూపర్డెంట్‌గా పని చేస్తున్న దీపక్‌ను కొడంగల్ తహసీల్దార్‌గా, కొడంగల్ తాసిల్దార్‌గా పనిచేస్తున్న విజయ్ కుమార్‌ను పూడూరు తహశీల్దార్‌గా, పూడూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్న భరత్ గౌడ్‌ను కలెక్టరేట్ సూపరిండెంట్‌గా బదిలీ చేశారు. అదేవిధంగా పలువురు డిప్యూటీ తాసిల్దారులు కూడా బదిలీ అయినట్టు సమాచారం.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో

## పాల్గొన్న అందెల శ్రీరాములు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 31): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు విఘ్నేశ్వర మండపాలను సందర్శించి బొజ్జ గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్, సీనియర్ నాయకులు తీగల సురేందర్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, దేశపాక జగన్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్‌కుమార్ యాదవ్, బీజేపీ ఉపాధ్యక్షులు సైదులు, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్ శివ ముదిరాజ్, భరత్ రెడ్డితో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వరుడి కృపతో అందరికి సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.



# నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

## : ఏసిపి లక్ష్మీనారాయణ



**ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 31)** వినాయక విగ్రహాల నిమజ్జనంలో జాగ్రత్తలు పాటిస్తూ నిర్వహించాలని షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని సురసముద్రం చెరువులో చేపట్టే వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ వి. జానకిరామ్ రెడ్డి, ఎస్సై బి.వెంకటేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం కోసం ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం వారికి పలు సూచనలు సలహాలు అందజేసినట్లు సిఐ వివరించారు.

# ఘనంగా 186వ జ్ఞానమాల కార్యక్రమం



**కీసర, మేజర్ న్యూస్ ఆగస్టు 31:** కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి వారం జరుగుతున్న జ్ఞానమాల కార్యక్రమం ఈసారి 186వ వారాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ నేతృత్వం వహించారు.

**బాబాసాహెబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి - తుడుం ఆగమయ్య**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుడుం ఆగమయ్య (కీసర మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు) మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధావి అని ప్రశంసించారు. బాబాసాహెబ్ ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని, విద్యార్థులు-యువత తప్పు దారి పట్టకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బలిదే రమేష్ గుప్తా, కీసర గుట్ట ఫౌండర్ ట్రస్టీ తటాకం రమేష్ శర్మ, శ్రీ కీసర బంగారు మైసమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ళ సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ కీసర మండల మహిళా ఉపాధ్యక్షురాలు కర్రె బలమని, బిఆర్ఎస్ పార్టీ కీసర గ్రామ శాఖ అధ్యక్షులు చినింగిని బాల్ రాజ్, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, 108 చిత్రం రవి, రాజలింగం ముదిరాజ్, కీసర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర సాయిలు, ప్రధాన కార్యదర్శి తుడుం బాలరాజ్, ఆనబోయిన కృష్ణ ముదిరాజ్, బోయిని నవీన్ ముదిరాజ్, రాగుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఐశ్వర్య కాలనీలో ఘనంగా గణపతి హెూమం.....

### గణపతి హెూమంతో సకల దోషాల నివారణ







**మేడిపల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనీ గణేష్ మండపం వద్ద ఆదివారం కాలనీ వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి హెూమాన్ని నిర్వహించారు. గణపతి హెూమం చేయడం వల్ల సకల దోషాల నివారించబడటమే కాకుండా ఆర్థిక, విద్య, ఆరోగ్య రంగాలలో ఆటంకాలు తొలగిపోతాయని కాలని వాసులు తెలిపారు. విఘ్నాలు తొలగిపోవడంతో అనేక విజయాలు సిద్ధిస్తాయని అన్నారు. ద్రవ్యాన్ని అగ్నిలో దహనం చేసినప్పుడు, అగ్ని నుండి వెలువడే ప్రకంపనలు శరీరరానికి ప్రతికూలత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిట్ల శ్రీనివాస్, అలుగువెల్లి సుదర్శన్ రెడ్డి, దబ్బేటి నర్సయ్య, రమేష్, హన్మంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అజయ్, రమేష్ రంగారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిత్ర యువజన సంఘం నాగారం (ఎఫ్వైఎన్) ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం..



**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,31):** నాగారం మిత్ర యువజన సంఘం (ఎఫ్వైఎన్) ఆధ్వర్యంలో శనివారం వినాయక నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. గ్రామమంతా ఉత్సాహభరితంగా మార్మోగింది. విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, లడ్డూ వేలం వంటి విశేషాలతో ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాశీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బృందం నిర్వహించిన గంగా హారతి కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చింది. అనంతరం జరిగిన లడ్డూ వేలం అత్యంత ఉత్సాహంగా సాగి, ప్రధాన ఫలితాలు ఇలా వెలువడ్డాయి.

**ప్రథమ లడ్డూ - అనఘ ఇంజనీర్ రూ.2,70,000కి కైవసం చేసుకున్నారు.**

**ద్వితీయ లడ్డూ - సాయిల్ గ్రూప్స్ వారు రూ.1,45,000కి సొంతం చేసుకున్నారు.**

**తృతీయ లడ్డూ - నోముల చంద్రు రెడ్డి రూ.1,10,000కి దక్కించుకున్నారు.**



నిమజ్జనోత్సవం సందర్భంగా "గణపతి బప్పా మోరియా" నినాదాలతో ఊరంతా మార్మోగింది. ఈ వేడుకలో ఫ్రెండ్స్ యువజన సంఘం నేతలు, ప్రముఖులు తదితరులు పాల్గొని ఉత్సవాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. ఈ విజయవంతమైన కార్యక్రమానికి కారణమైన ప్రతి ఒక్కరికి, పాల్గొన్న ప్రజలకు, యువతకు నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఏడాది మరింత హైలైట్స్‌తో, మరింత ఉత్సాహంతో గణనాథుని వేడుకలు నిర్వహిస్తామని మిత్ర యువజన సంఘం నాగారం (ఎఫ్వైఎన్) ప్రతినిధులు తెలిపారు.

## వినాయక పూజలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి....



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):** ఆదివారం ఉదయం న్యూ కలెక్టరేట్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యం లో కాలనీవాసులందరూ చిన్న పెద్ద తేడా లేకుండా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరిని కలెక్టరేట్ గేటు ముందు కాలనీవాసులందరూ కలసి ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ పూజకు రావాలని ఆహ్వానించగానే తమ విలువైన సమయాన్ని కేటాయించి పూజా కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్ఫూర్తిదాయకమైన సూచనలు, సలహాలను విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులతో కొంత సమయం కేటాయించి వీలైతే మరొక సారి సాయంత్రం జరిగే పూజా కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయనకు కాలనీవాసులందరూ కృతజ్ఞతలు తెలిపి, ప్రసాదము శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా నాయకుడికి పలువురు పరామర్శ...



**బషీరాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 31):** ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకొని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న క్యాద్గిరా మాజీ ఎంపీటీసీ మడపతి నాగేంద్రయ్యను హనుమాన్ దేవాలయ సభ్యులు పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నారాయణరావు ఫోన్ చేసి ఫోన్లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పవన్ టాకూర్, ఏఎంసి డైరెక్టర్ జగన్నాథ రావ్ కుల్కర్ణి, మాజీ వార్డ్ మెంబర్ రాజు, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు శైలు గౌడ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజ్ సంఘం వినాయకుడి నిమజ్జన మహెూత్సవం



**మేడ్చల్ మేజర్ న్యూస్ ఆగస్టు 31:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన మహెూత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగం శివ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతుల పాడిపంటలు సమృద్ధిగా పండి అధిక దిగుబడులు రావాలని ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు.

గత ఐదు సంవత్సరాలుగా యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడిని సంఘంలో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాటలో గ్రామ యువనాయకులు నీరుడి మహేందర్ (దత్తు) కైవసం చేసుకున్నారు. విఘ్నేశ్వరుడిని మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ ప్రాంగణంలోని మంజీరా నదికి తరలించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు మార్కంటీ నాగరాజు, ఉపాధ్యక్షులు జీ.పరమేష్, నీరుడి శ్రీరామ్, గౌతమ్, సభ్యులు మర్రిచెట్టు ప్రసాద్, కొండ శ్రీనివాస్, మేకల కృష్ణ, తిరుమణి రమేష్, వెంకట్ లచ్చు నర్సింహ, రవి అర్జున్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.30వేలకు ... లడ్డు దక్కించుకున్న రెగోండి మాజీ సర్పంచ్ హైదర్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 31)ః** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును అదివారం పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ రూ.30వేలకు దక్కించుకున్నాడు. గత ఏడాది కూడ హైదర్ రెగోండి గ్రామంలో లడ్డు వేలంలో పాల్గోని లడ్డును దక్కించుకున్నట్లు గ్రామ ప్రజల ద్వార తెలసింది. ఈ ఏడాది కూడ ఎస్సీ కాలనిలో లడ్డును దక్కించుకోవడం జరిగిందని మాజీ సర్పంచ్ హైదర్ తెలియచేశారు. ప్రతి ఒక్కరు కుల మతాలకు ఆతీతంగా పండుగలు జరుపుకోవాలని ఆయన తెలియచేశారు. ప్రతి సంవత్సరం పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును మాజీ సర్పంచ్ హైదర్ లడ్డు దక్కించుకోవడంతో ఆయనను గ్రామస్థులు సన్మానం చేశారు. వినాయక పండుగలతో పాటు గ్రామంలో ఏ పండుగలు జరుపుకున్న తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును వేలంలో దక్కించుకుని గ్రామంలో అందరికి ప్రసాదంగా అందచేయడం జరిగిందన్నారు.



పెద్దేముల్ మండల రెగోండి గ్రామం రూ.30వేలకు లడ్డు దక్కించుకున్న మాజీ సర్పంచ్ హైదర్

రెగోండి గ్రామ ప్రజలు ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**● 2002-2003 బ్యాచ్ పూర్వపు స్నేహితులు సహాయం ● పూర్వపు విద్యార్థులను అభినందించిన విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి**

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః** దోమ మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామానికి చెందిన బల్లమొగులయ్య తల్లి బల్ల నర్సమ్మ అనారోగ్యంతో మరణించింది. మరణించిన విషయం తెలుసుకొన్న 2002-2003 బ్యాచ్ పదవ తరగతి పూర్వపు స్నేహితులు వెళ్లి బల్ల మొగులయ్యను పరామర్శించి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.మరణించిన విషయం తీసుకొని తోటి స్నేహితునీకి అండగా ఉంటూ సహాయం చేయడన్ని పూర్వపు విద్యార్థులను పూర్వపు విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు స్నేహితులు మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,



శ్రవణ్ కుమార్ రెడ్డి,కావాలి శ్రీనివాస్ యాదవ్,దోమ మాజీ వార్డు సభ్యులు దప్పు రమేష్,గ్రామస్తులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం లోనిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆర్థిక సాయం



**బంటారం మేజర్ న్యూస్ (ఆగస్టు 31)** మండల పరిధిలోని బస్వపూర్ గ్రామంలో కమ్మర్పల్లి సుక్కమ్మ శనివారం స్వర్గస్తులైనందున వారు నిరుపేద కుటుంబం కావడంతో.వారికి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కుమ్మర్పల్లి మొగులప్పకు తమ వంతు ఆర్థిక సాయాన్ని 6,500 రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.

# విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**బంటారం మేజర్ న్యూస్ (ఆగస్టు 31)** బంటారం మండల కేంద్రంలోని దుర్గ భవాని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మర్పల్లి మాజీ ఏఎంసి డైరెక్టర్ జనగాం ప్రభాకర్ యాదవ్ కుటుంబ సమేతంగా గ్రామం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం స్వామివారిని గణేష్ నిమజ్జనానికి ఊరేగింపులో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది

# రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి

**రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్**

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగష్టు 31):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు.ఆదివారం అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తో కలిసి పరిశీలించారు. సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ...
సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలో మరిన్ని



గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైయస్ గౌడ్, అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, బండి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి హోమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



**గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల గార్డెన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన గణపతి హోమంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణపతి హోమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. గణనాథుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల గార్డెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో మెగా ఉచిత వైద్య శిభిరం...



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః** మణికొండ మున్సిపల్‌లోని విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ ఆద్వర్యంలో మణికొండ మర్రిచెట్టు కూడలి సమీపాన మున్సిపల్ కమ్యూనిటి హోల్ నందు ఆదివారం మెడ్‌కేర్ డయాగ్నొస్టిక్స్ ఓయూ. కాలనీ సహకారంతో మెఘా ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్లు జయశ్రీరెడ్డి, శ్రీరాములు కడియాల, రవితేజ, రవీష్ అజ్మీరా, శ్యామ్ కె జైశ్వాల్, నిషీత్ వడ్డెబోయిన, పి. పి. రమ్యా, వీ. కృష్ణయ్యాజి, నరసింహరావు, శ్రీకాంత్, వినిల అన్నే, మనోహర్ పర్యవేక్షణలో స్థానికులకు వివిధ రకాల చికిత్స నిర్వహించి టెస్టులతో పాటు మెడిసెన్‌ని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు అందె లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అన్న దానంతో భక్తి భావం పెరుగుతుంది

**దోమ బిఆర్‌యస్ మాజీ ప్రజాప్రతినిధులు.**




**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31)ః** గణేష్ మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందని దోమ మండల మాజీ ప్రజాప్రతినిధులు కె.రాజిరెడ్డి, బోయిని లక్ష్మయ్య,బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్‌లు అన్నారు. దోమ గ్రామ పంచాయతి తొమ్మిదో వార్డ్ మాజీ సభ్యులు బండి సాయిలు, కాలనీ యువకుల పిలుపు మేరకు తొమ్మిదో వార్డ్ లోనీ వినాయక మండపం దగ్గర నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్త ప్రసాదాలు స్వీకరించి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఈరారం వెంకటయ్య,యువకులు కొల్లూర్ చక్రదర్ రెడ్డి, కుమ్మరి దస్తగిరి, చిలుకమూరి నరేష్, హనుమంతు, దస్తయ్య, యాదయ్య, నిర్వాహకులు, యువకులుతదితరులు పాల్గొన్నారు.

# ఏకదంతుడి సేవలో మాజీ కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 31)**
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షా కోట్ లక్ష్మి నగర్‌లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఏకదంతుడి కి ప్రత్యేక పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి. మాజీ కార్పొరేటర్ ను కాలనీవాసులు శాలవాలతో సత్కరించి అభినందించారు.

# పరాకాష్టకు చేరిన కాంగ్రెస్ పార్టీ నీచపు గుణం

**బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**



**ఘట్‌కేసర్/ ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఆగస్టు, 31):**

కాంగ్రెస్ కుటుంబ వారసత్వ నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో 30కి పైగా వరుస ఓటముల ద్వారా వచ్చిన నిరాశ నిస్పృహ నుండి నీచం వైపు ఆ పార్టీని రాహుల్ గాంధీ నడిపిస్తున్నాడని బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం బీజేపీ సీనియర్ నాయకులు ప్రభంజన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా , కాచవని సింగారం జయశంకర్ చౌరస్తా దగ్గర కాంగ్రెస్ పార్టీ మోడీ మాతృ మూర్తి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ శ్రేణులతో కలిసి రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్ని కుట్రలు పన్నినా గెలుపు దరిదాపుల్లో కూడా లేకుండా పయనిస్తున్న నేపథ్యంలో ఇక తన స్థాయిని పాతాళానికి పడవేస్తూ ప్రధాని మోదీ గారి మాతృ మూర్తిని రాహుల్ గాంధీ అవమానించేందుకు కూడా వెనకాడకుండా రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి, ఘట్‌కేసర్ మండల కార్యదర్శి రమేష్ నాయుడు, మధు, మాధవి, మమత శర్మ, బాలు యాదవ్, మహేష్, ఉదయ్ కుమార్, ముఖేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరంతో నిరుపేదలకు ఎంతో మేలు

**- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):**
ఉచిత వైద్య శిబిరంతో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ మేరకు కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నీలిమ మెడికల్ సైన్స్ కళాశాల పడడం దానికి అనుబంధంగా నీలిమ ఆస్పత్రి ద్వారా స్థానిక ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిభిరాల ద్వారా ఎంతో మంది వైద్య పరీక్షలు చేయించుకొని మందులు ఉచితంగా పొందుతున్నారని గుర్తు చేశారు. ఆస్పత్రిలో పేదలకు 50 శాతం తగ్గింపుతో మందులు అందిస్తున్నారని, గర్భిణీలకు 9 కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.

అనారోగ్యాల భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలకు ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు దాదాపు 110 ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అందించారని తెలిపారు. మున్సిపాలిటీ ప్రజలకు నీలిమ ఆస్పత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందించడం హర్షనీయమని, నీలిమ ఆస్పత్రి చైర్మన్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో 700 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, పోచారం మాజీ ఉప సర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, బైర ఐలయ్య, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, యంజాల భాస్కర్ గౌడ్, కొమ్ముల ప్రశాంత్, నీలిమ ఆస్పత్రి సిబ్బంది ఆశిష్, నగేష్, ఎడ్ల భరత్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహణం చేసిన భాజపా నాయకులు



**మేడ్చల్ మేజర్ న్యూస్ ఆగస్ట్ 31 :**గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పట్లోల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు మరియు ఆయన తల్లి గారి గురించి అసభ్యకర నినాదాలు వినిపించబడ్డాయి. ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, మన భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమాన కారం అని అయన అన్నారు,ఈ సంఘట కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అయన అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలరు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి చింతలపూడి రామారావు, ఉపాధ్యక్షులు వసంత్ రెడ్డి, మలిగే శ్రీకాంత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికడి నవనీత, యువమోర్చ అధ్యక్షులు విక్రమ్, సుంకు నవీన్, అరుణ్, వినోద్, శాంతాన్ రెడ్డి గణేష్, ప్రదీప్, అనుదీప్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31): ఉద్యోగులకు పదవీ విరమణ సహజమేనని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్యనాయక్, దత్తునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వాహణలో చేసిన సేవలు గుర్తుండిపోతాయన్నారు. ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన శ్రీనివాసులును పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.



## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31):** దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికీ చెందిన సరగళ్ల సాయిలు అనరోగ్యంతో బాధ పడుతున్నాడని గ్రామస్తుల ద్వారా తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్య తక్షణ కర్చుల నిమిత్తం ఆర్తిక సహాయం అందించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ వారు మాట్లాడుతు అధైర్యపడవద్దు నేను ఉన్న అని తెలియజేశారు. వైద్య ఖర్చులకు నిమిత్తం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్‌మోహన్‌రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వం నుండి ఎల్‌ఓసి మంజురి చేయిస్తానని అన్నారు. ఈ కార్యమం లోనల్ల సాయిలు, ఎర్ర రాములు, పొట్ట అంజిలయ్య, పొట్ట బసంతయ్య, పొట్ట చెంద్రయ్య, సంగిని నర్సిములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్దం



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31):** బీహార్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోడీ ని మరియు వారి మాతృమూర్తి పై అనుచిత వాక్యాలు చేసిన సందర్భంగా ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ దోమ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ అధ్యక్షులు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను ఆదివారం ధహనం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మేకల యాదయ్య , ఓబీసీ మోర్చా అసెంబ్లీ ఇంచార్జి తుప్ప విజయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ప్యాట అశోక్ కుమార్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మేకల గోవర్ధన్, మండల ఉపాధ్యక్షులు బోయిని బాబు, భూత్ అధ్యక్షులు ఇలావోణీ శివ కుమార్, బుసని సాయి, మండల కార్యదర్శి సూరారం కృష్ణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి టాంకరి మహేష్, సంజీవ్,గణేష్ దోమ, తిరుమలేష్ సందారం, మేకల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31):**
దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి తండాకు చెందిన మాజీ సర్పంచ్ రాములు నాయక్ తండ్రి దేవుళ్ళ నాయక్ శనివారం నాడు చేశారు. గ్రామస్తుల ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతి పట్ల దిగ్ర్భాంతి వ్యక్తపరుస్తూ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్రి, రాములు గౌడ్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.